
# తలనొప్పి లెన్నెన్నో, చికిత్స ఒకటి!




## శక్తివంతమైన విశ్వసనీయమైన అనాసిన్

అనాసిన్‌లో బాధ నివారక ఔషధాలు వున్నాయి— వాటిని మరి ప్రపంచమంతటాగల డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేస్తారు. అందుకే తలనొప్పి నుంచి వెంటనే ఉపశమనం పొందడం కోసం కేవలం అనాసిన్ వేసుకుంటే చాలు.

తలనొప్పి మాత్రమే కాదు, జలుబు, పడిశం, ఫ్లూ, వెన్నునొప్పి, కాళ్ళనొప్పులు, పంటినొప్పి వీటికికూడా యిది పనిచేస్తుంది.


సురక్షితమైన ఫాయిల్ ప్యాక్‌లో

అంటే మీ డాక్టరుగారి మందే యిక

అనాసిన్*

భారత దేశపు నం. 1 నొప్పిని నివారించే ఔషధం

* Licensed user of T.M. Geoffrey Manners & Co. Ltd. GM-DL-85-TL

28-2-86 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

# కాలమ్ దాటని కథ

సన్నగా తుంపర పడుతోంది. కిషోర్ లో నూన్ షో చూసి రేపే తిరుపతి కెళ్ళాలి అనుకొంటూ ముషీరా బాద్ లో నేనుంటున్న రూముకు బయల్దేరాను. తుంపరే కాబట్టి నడుస్తూ వెళ్ళొచ్చు. కాని నడిచే ఓపిక లేదు. ఎదురుగానే బస్టాపు. నే వెళ్ళాల్సిన బస్సుకోసం నిల బడ్డాను. కాసేపట్లో నెం. 1 బస్సొచ్చింది. చిక్కడపల్లి మీదుగా వెళ్తుంది కాబట్టి బస్సులో వెళ్తే దగ్గరే. టికెట్టు అర్ధవై పైసలే. ఐనా ఎందుకో ఇవ్వబుద్ధి కాలేదు. ఓసి గానే వెళ్దామనుకొన్నా. ఫుట్‌పాత్ దగ్గరే వున్నాడు కండక్టరు. అందర్నీ టికెట్టడిగి బస్సు దిగి ముందువైపు వెళ్ళాడు. రోడ్డుమీదనే వున్న నేను వెంటనే బస్సెక్కే శాను. బస్సు కదిలింది. చిక్కడపల్లిలో అంతగా జన సమర్దం లేనిచోట ఆగింది బస్సు. అక్కడ స్టాపింగు లేదు, జనం నిండా వున్నారని కాబోలు. కండక్టరు

## తగిన శాస్త్రి

అందరికీ టికెట్టు ఇస్తూ చివరికి వచ్చాడు. నా దగ్గర కొచ్చేంతలో నేను బస్సు దిగేసి నడక సాగించాను. కాసేపట్లో బస్సు వెళ్ళిపోయింది. చిరుజల్లులో నడచు కొంటూ 'సుదర్శన్' గ్రూప్ దగ్గరకొచ్చాను. ట్రాఫిక్ (ఎర్ర) లైట్లు కారణంగా నేనుండే పక్క వాహనాలు ఆగి వున్నాయి. ఇంతలో నేను వెళ్ళే రూటు మీదుగా వెళ్ళే మరో బస్సు రావడంతో వెంటనే ఎక్కేశా. కండక్టరు టిక్కెట్టడగడనే ధీమాతో (అది స్టాపింగు కాదుకాబట్టి). బస్సు కదిలింది. కండక్టరు దగ్గరికొచ్చాడు. టిక్కెట్టడి గాడు. 'తీసుకొన్నా' నన్నా. 'చూపించ' మన్నాడు. తెల్ల మొహం వేశాను. డబ్బులీయమన్నాడు. మాట్లాడకుండా నా దగ్గరున్న రెండ్రూపాయల్నోటిచ్చాను. తీస్కొని అర్ధవైపైసల టిక్కెట్టిచ్చాడు. చిల్లరడిగాను. లేదన్నాడు. చిల్లరేమో వుంది కాని, లేదనే బుకాయిస్తున్నాడు. టిక్కెట్టు వెనకాల మిగిలింది రాసిచ్చి 'మళ్ళీ తీస్కో' మన్నాడు. అందరకీ తెల్సిన తప్పు చేయడంతో వెంటనే గట్టిగా చిల్లరడగలేక పోయాను. నా స్టాపొచ్చింది. చిల్లర్ను గుర్తుచేశాను. మళ్ళీ అదే సమాధానం. ఇంకోసారి అడిగేందుకు ఆస్కారమివ్వకుండా ముందువైపెళ్ళి పోయాడు. నా కక్కుర్తికి తగిన శాస్త్రి జరిగిందను కొంటూ బస్సు దిగాను. చివరి ప్రయత్నంగా రోడ్డుమీద నుంచే కండక్టరు కోసం చూశాను. లాభంలేకపోయింది. అక్కడే వున్న బురదను కాస్త నా మొహాన జిమ్మి బస్సెళ్ళిపోయింది. అర్ధవై పైసల కక్కుర్తికి ఎనిమి దింతల జరిమానా పడిందని విచారిస్తూ రూముకేసి అడుగువేశాను.

—విజయశ్రీ